భారతీయ రిజర్వ్ బ్యాంక్

www.rbi.org.in

RBI/2016-17/42 ఆగస్ట్ 25, 2016

FIDD. GSSD.CO.BC.No.13/09.01.03/2016-17

చైర్మన్/మానేజింగ్ డైరెక్టర్

ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులు

అయ్యా/అమ్మా,

దీన్‌దయాల్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం – [National Rural Livelihoods Mission (DAY-NRLM)]– ఆజీవిక – వడ్డీపై ఆర్థిక సహాయ కార్యక్రమం (Interest Subvention Scheme)

జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (National Rural Livelihoods Mission (NRLM) క్రింద వడ్డీ పై ఆర్థిక సహాయం గురించి, మాచే జనవరి 21, 2016 తేదీన జారీ చేయబడ్డ సర్క్యులర్ FIDD.GSSD.CO.BC.NO.19/09.01.03/2015-16 ను దయచేసి చూడండి.

2. 2016-17 సంవత్సరంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం (National Rural Livelihoods Mission (NRLM) క్రింద వడ్డీపై ఆర్థిక సహాయం అందించడానికి భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖచే సవరించబడిన మార్గదర్శకాలు దీనితో జత చేయబడినవి. అన్ని ప్రభుత్వ బ్యాంకులు, 15 ప్రైవేట్ రంగ బ్యాంకులు (జాబితా జతచేయబడినది) ఈ మార్గదర్శకాలను పాటించవలెను.

విధేయులు,

(ఉమా శంకర్)

చీఫ్ జనరల్ మేనేజర్

అనుబంధములు: పైన సూచించినవి

స్త్రీల స్వయం సహాయక సంఘాలకు (SHGs)
జారీచేసిన రుణాల వడ్డీపై ఆర్థిక సహాయ పథకం 2016-17

I. 2016-17 సంవత్సరంలో స్త్రీల స్వయంసహాయక సంఘాలకు జారీ చేసిన రుణాల వడ్డీపై, ఆర్థిక సహాయ పథకానికి సంబంధించి, అన్ని వాణిజ్య బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు, 250 జిల్లాలలోని సహకార బ్యాంకులు, పాటించవలసిన మార్గదర్శకాలు

i. అన్ని స్త్రీల స్వయంసహాయక సంఘాలు ₹ 3 లక్షల వరకు రుణం 7% వడ్డీకి పొందడానికి అర్హులు. SGSY క్రింద క్యాపిటల్ సబ్సిడీ పొందుతున్న SHGలు ఈ పథకం క్రింద ప్రయోజనం పొందడానికి అర్హులు కావు.

ii. వాణిజ్య బ్యాంకులు/సహకార బ్యాంకులు, ఆనుబంధం I లో పేర్కొన్న జిల్లాలలో ఉన్న స్త్రీల స్వయంసహాయక సంఘాలకు 7% వడ్డీకే రుణాలు మంజూరు చెయ్యాలి.

iii. సాధారణంగా వసూలు చేయబడే సగటు వడ్డీ రేటుకూ, 7%నికి మధ్యగల వ్యత్యాసం మేరకు, [Weighted Average Interest Charged (ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం 2016-2017 సంవత్సరానికి సూచించిన WAIC ఆధారంగా)] బ్యాంకులకు ఆర్థిక సహాయం అందజేయబడుతుంది. 2016-17 సంవత్సరానికి దీనిపై గరిష్ఠ పరిమితి 5.5%. సూచించబడిన 250 జిల్లాలలో, SHG లకు 7% వడ్డీకే రుణాలు జారీచేసిన అన్ని బ్యాంకులకు ఈ ఆర్థిక సహాయం లభిస్తుంది.

iv. ఇంతేగాక, సకాలంలో తిరిగి చెల్లించిన రుణాలపై, అదనంగా మరో 3% సహాయం లభిస్తుంది. ఒక SHG సకాలంలో రుణం తిరిగి చెల్లించింది అనడానికి RBI విధించిన ఈ క్రింది ప్రమాణాలు నెరవేర్చి ఉండాలి.

a. <u>నగదు రుణాల పరిమితికొరకు (for Cash Credit Limit):</u>

i. అనుమతించిన రుణ పరిమితిని మించి, బకాయిలు వరుసగా 30 రోజులు దాటి ఉండరాదు.
ii. ఖాతాలో నిత్యమూ క్రెడిట్/ డెబిట్ లావాదేవీలు జరుగుతూ ఉండాలి. ఏమయినాగాని, కనీసం నెలకు ఒక్కటయినా, వినియోగదారు ప్రేరణద్వారా జరిగిన జమ, ఉండితీరాలి.
iii. వినియోగదారు ప్రేరణద్వారా జమ అయిన మొత్తం, ఆనెలలో వసూలు చేసిన వడ్డీకి సరిపోయినంత ఉండాలి.

b. <u>నిర్ణీతకాల రుణాలకొరకు (for Term Loans):</u> వడ్డీ మరియు/లేక అసలు వాయిదాలు, గడువుతేదీ పూర్తి అయిన 30 రోజుల లోపు చెల్లించబడితే, అట్టి రుణాలు, సకాలంలో చెల్లించబడినట్లు పరిగణించబడతాయి.

ఇకపైకూడా, సకాల చెల్లింపులపై రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు అమలులో ఉంటాయి.

సకాలంలో చెల్లింపులు జరిపిన SHG ఖాతాలు, రిపోర్టింగ్ త్రైమాసికం పూర్తయిన తరువాత, వడ్డీపై 3% అదనపు ఆర్థిక సహాయానికి అర్హులౌతాయి. ఈ మొత్తాన్ని, బ్యాంకులు ముందు SHG ఖాతాలకు జమచేసి, ఆతరువాత భర్తీకై కోరవలెను.

v. ఈ పథకం, గ్రామీణ ప్రాంతాల్లోని స్త్రీల SHGలకు పరిమితం.

vi. ఈ పథకానికి ఆర్థిక సహాయం, DAY-NRLM కొరకై కేంద్రం కేటాయించిన నిధుల నుండి సమకూర్చబడుతుంది.

vii. ప్రభుత్వ/ప్రైవేట్ బ్యాంకులలో ఈ పథకం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoRD) ఎంపికచేసిన నోడల్ బ్యాంక్ ద్వారా అమలుచేయబడుతుంది. నోడల్ బ్యాంక్, MoRD సూచించిన విధంగా 'పెట్' ద్వారా ఈ పథకం అమలు చేస్తుంది. 2016-17 సంవత్సరానికి నోడల్ బ్యాంకుగా, కెనరా బ్యాంకును MoRD ఎంపికచేసింది.

viii. కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ [Core Banking solutions, (CBS)] నిర్వహిస్తున్న అన్ని బ్యాంకులు, వడ్డీపై ఆర్థిక సహాయ పథకం వినియోగించుకోవచ్చు.

ix. SHG లకు 7% వడ్డీపై జారీ చేసిన రుణాలపై సాధారణ ఆర్థిక సహాయంపొందడానికి, SHG యొక్క రుణ వివరాలను, అన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు, నోడల్ బ్యాంక్ పోర్టల్‌లో, వారు సూచించిన సాంకేతిక ప్రమాణాలను అనుసరించి, అప్‌లోడ్ చెయ్యాలి. 3% అదనపు సహాయంకూడా అదే పోర్టల్ ద్వారా క్లైమ్ చెయ్యాలి. ప్రభుత్వ రంగ బ్యాంకులు సాధారణ క్లైములు (WAIC కి 7% మధ్యగల వ్యత్యాసం) మరియు అదనపు క్లైములు (సకాల చెల్లింపులపై 3%), త్రైమాసిక కాల అవధుల్లో (జూన్ 30, 2016, సెప్టెంబర్ 30, 2016, డిసెంబర్ 31, 2016 మరియు మార్చ్ 31, 2017), తదుపరి నెల ఆఖరి వారంలో క్లైమ్ చెయ్యాలి.

x. ప్రభుత్వరంగ/ప్రైవేట్ రంగ బ్యాంకులు, SHGలకు 7% వడ్డీకి రుణాల మంజూరుకు, అదనపు 3% పై ఆర్థిక సహాయం పొందడానికి, నోడల్ బ్యాంకుకు మూడు నెలలకొకసారి క్లైమ్ ధృవపత్రాలు సమర్పించాలి. బ్యాంకులు సమర్పించిన క్లైములతోబాటు, క్లైమ్ నిజమైనది,

సరైనది అని ధృవ పత్రపు అసలు, జతచేయాలి. (Annexure – III to V). మార్చ్ 2017 త్రైమాసపు క్లైమ్, 2016-17 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ సర్టిఫికేట్ సమర్పించిన తరువాతే, చెల్లించబడుతుంది.

xi. ప్రభుత్వ/ప్రవేట్ రంగ బ్యాంకులు, 2016-17 సం.లో చేసిన చెల్లింపులు ఆసంవత్సరంలో క్లైమ్ చేయనట్లయితే అటువంటి క్లైమ్‌లు అన్నీ కలిపి 'అడిషనల్ క్లైమ్' అని సూచిస్తూ, ఆడిటర్ సర్టిఫికేట్‌తోబాటు, జూన్ 30, 2017 లోగా నోడల్ బ్యాంకుకు సమర్పించాలి.

xii. బ్యాంకులు చేసిన క్లైమ్‌లో ఏవేని సవరణలు ఉంటే, అవి ఆడిటర్ సర్టిఫికేట్ ఆధారంగా, తరువాతి క్లైముల నుండి సర్దుబాటు చేయబడతాయి. ప్రభుత్వ/ప్రైవేట్ రంగ బ్యాంకులు, అవసరమైన దిద్దుబాట్లు, నోడల్ బ్యాంక్ పోర్టల్ ద్వారా చేయవలెను.

II. వడ్డీపై ఆర్థిక సహాయ పథకం - II శ్రేణి జిల్లాలకొరకు (250 జిల్లాలు గాక)

250 జిల్లాలలోనేగాక, ఇతర II శ్రేణి జిల్లాలలోని స్త్రీల స్వయం సహాయక సంఘాలుకూడా DAY-NRLM క్రింద, 7% వడ్డీపై రుణాలు పొందవచ్చు. ఈ సహాయం, DAY-NRLM క్రింద కేటాయించిన నిధులనుండి, రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి వ్యవస్థల ద్వారా (SRLMs) అందచేయబడుతుంది. బ్యాంకులు SHGల నుండి, వారి రుణ నిబంధలను అనుసరించి వడ్డీ వసూలు చేస్తాయి. అయితే ఈవడ్డీరేటుకూ, 7% మధ్యగల వ్యత్యాసం, SRLM, ద్వారా SHGల ఖాతాల్లో జమ చేయ బడుతుంది. (2016-17 ఆర్థిక సంవత్సరానికి గరిష్ఠ పరిమితి 5. 5%).

తదనుసారంగా, II శ్రేణి జిల్లాలకు, వడ్డీపై ఆర్థిక సహాయానికి (Interest Subvention Scheme) వర్తించే మారదర్శకాలు ఈ క్రింద పేర్కొనబడ్డాయి:

(A) <u>బ్యాంకుల పాత్ర:</u>

కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (CBS) నిర్వహిస్తున్న అన్ని బ్యాంకులు, MoRD సూచించిన నమూనాలో, నేరుగా MoRD కి (FTP ద్వారా), SRLM లకు, వారి వారి జిల్లాల్లో SHG లకు మంజూరు చేసిన రుణాలు, బకాయిలకు సంబంధించిన అన్ని వివరాలూ తెలియచెయ్యాలి. SHGలకు, వడ్డీపై ఆర్థిక సహాయం చెల్లించడానికి వీలుగా, ఈ వివరాలు నెలవారీగా సమర్పించాలి.

(B) రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర:

i. అన్ని స్త్రీ స్వయంసహాయక సంఘాలు, DAY-NRLM క్రింద, స్వయంసహాయక సంఘాలుగా పరిగణించబడతాయి. రుణాలు సకాలంలో చెల్లిస్తే, ₹ 3 లక్షలవరకు రుణం, 7% వడ్డీకే పొందడానికి అర్హులౌతాయి.

ii. ఈ పథకం రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి వ్యవస్థలద్వారా (SRLMs) ద్వారా నిర్వహించబడుతుంది. అర్హులైన SHGలకు, వాణిజ్య/సహకార బ్యాంకులనుండి పొందిన, రుణంపై చెల్లించవలసిన వడ్డీపై ఆర్థిక సహాయం అందించబడుతుంది. దీనికై నిధులు, కేంద్ర ప్రభుత్వం నిర్ణయానుసారం, కేంద్రంచేసిన కేటాయింపుల నుండి, రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా ఇచ్చిన నిధులనుండి సమకూర్చబడతాయి.

iii. బ్యాంకులు SHG లనుండి వసూలుచేసిన వడ్డీకి, 7% కి మధ్యగల వ్యత్యాసాన్ని (2016-17 లో, గరిష్ఠంగా 5. 5%) SRLMs నేరుగా నెల/త్రైమాసిక వ్యవధుల్లో, భర్తీ చేస్తాయి. సకాలంలో రుణం తిరిగి చెల్లించిన SHGల ఖాతాలకు ఈ సొమ్ము SRLMs చే, ఇ-ట్రాన్స్ఫర్ (e-transfer) ద్వారా జమచేయబడుతుంది.

iv. సకాలంలో రుణం తిరిగిచెల్లించబడింది అనడానికి, RBI సూచించిన ఈ క్రింది ప్రమాణాలు నెరవేర్చి ఉండాలి:

a. <u>నగదు రుణాల పరిమితికొరకు (for Cash Credit Limit):</u>

1. అనుమతించిన రుణ పరిమితిని మించి, బకాయిలు వరుసగా 30 రోజులు దాటి ఉండరాదు.
2. ఖాతాలో నిత్యమూ క్రెడిట్/ డెబిట్ లావాదేవీలు జరుగుతూ ఉండాలి. ఏమయినాగాని, కనీసం నెలకు ఒక్కటయినా, వినియోగదారు ప్రేరణద్వారా జరిగిన జమ, ఉండితీరాలి.
3. వినియోగదారు ప్రేరణద్వారా జమ అయిన మొత్తం, ఆనెలలో వసూలు చేసిన వడ్డీకి సరిపోయినంత ఉండాలి.

b. <u>నిర్ణీతకాల రుణాలకొరకు (for Term Loans):</u> వడ్డీ మరియు/లేక అసలు వాయిదాలు, గడువుతేదీ పూర్తి అయిన 30 రోజుల లోపు చెల్లించబడితే, అట్టి రుణాలు, సకాలంలో చెల్లించబడినట్లు పరిగణించబడతాయి.

ఇకపైకూడా, సకాల చెల్లింపులపై రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు అమలులో ఉంటాయి.

III. వడ్డీపై ఆర్థిక సహాయానికి ప్రత్యేకమైన పథకాలున్న రాష్ట్ర ప్రభుత్వాలు, వాటి మార్గదర్శకాలను కేంద్ర పథకంతో సమన్వయించవలసిందిగా సూచించబడినది.

7% వడ్డీపై జారీచేసిన రుణాలపై ఆర్థిక సహాయానికి, సకాలంలో తిరిగిచెల్లించిన రుణాలపై 3% అదనపు సహాయానికి అర్హమైన 250 జిల్లాల జాబితా

క్రమ సంఖ్య	రాష్ట్రం	క్రమ సంఖ్య	జిల్లా పేరు
1.	ఆంధ్ర ప్రదేశ్	1.	గుంటూర్
		2.	కృష్ణా
		3.	శ్రీకాకుళం
		4.	తూర్పు గోదావరి
		5.	విజయనగరం
		6.	విశాఖపట్నం
2.	అరుణాచల్ ప్రదేశ్	1.	తూర్పు సియాంగ్
		2.	తూర్పు కామెంగ్
		3.	పాపుంపరె
		4.	లోహిత్
3.	అస్సామ్	1.	చిరాంగ్
		2.	కర్బి ఆంగ్లోంగ్
		3.	సోనిత్‌పూర్
		4.	టిన్సూకియా
		5.	హైలకండి
		6.	ధెమెజి
		7.	జోర్హాట్
		8	నాగాంవ్
4.	బిహార్	1.	సహార్సా
		2.	సుపౌల్
		3.	మాధేపుర
		4.	నలంద

		5.	ఖాగ్రియ
		6.	తూ. చంపారన్ (మోతిహరి)
		7.	అర్వాల్
		8.	ఔరంగాబాద్
		9.	గయ
		10.	జమూయ్
		11.	జెహానాబాద్
		12.	కైమూర్
		13.	ముంగేర్
		14.	నవాడా
		15.	రోహ్టాస్
		16.	ప. చంపారన్
		17.	సీతామర్హి
5.	చత్తిస్‌గఢ్	1.	బల్‌రామ్‌పూర్
		2.	సూరజ్‌పూర్
		3.	సుకామా
		4.	కొండాగాఁవ్
		5.	గరియాబంద్
		6.	బలోడా బజార్
		7.	ధమ్‌తారి
		8.	రాయ్‌గఢ్
		9.	బస్తర్
		10.	బిజాపూర్
		11.	దంతెవాడా
		12.	జాష్‌పూర్
		13.	కంకేర్
		14.	కవర్ధా
		15.	కోరియా

		16.	నారాయన్‌పూర్
		17.	రాజ్‌నంద్‌గావ్
		18.	సర్గూజా
6.	గుజరాత్	1.	ఛోతాదేపూర్
		2.	మాహిసాగర్
		3.	మెహ్‌సానా
		4.	జునాగఢ్
		5.	వడోదర
		6.	బనస్కాంతా
		7.	పంచ్‌మహల్
7.	ఝార్ఖండ్	1.	పక్కూర్
		2.	దుంకా
		3.	గొడ్డా
		4.	బోకరవ్
		5.	చాత్రా
		6.	గఢ్‌వాహ్
		7.	గిరిధ్
		8.	గుమ్లా
		9.	హజారిబాగ్
		10.	ఖూంటి
		11.	కొదర్మా
		12.	లాతెహార్ (ఉ)
		13.	లోహర్దాగా
		14.	పశ్చిమ్ సింగ్‌భమ్
		15.	పాలము
		16.	పూర్బి సింగ్‌భమ్
		17.	రాంగఢ్
		18.	రాంచి (రూరల్)

		19.	సరైకేల (ఉ)
		20.	సిండేగ (ఉ)
8.	కర్నాటక	1.	బిజాపూర్
		2.	చామరాజ్‌నగర్
		3.	చిత్రదుర్గ
		4.	గుల్బర్గా
		5.	మైసూర్
		6.	తుంకూర్
		7.	గడగ్
		8.	కొప్పల్
9.	మధ్య ప్రదేశ్	1.	సాగెర్
		2.	దామోహ్
		3.	తికామ్‌గఢ్
		4.	పన్నా
		5.	చాహతాపూర్
		6.	ఝూబువ
		7.	ధార్
		8.	అన్నుపూర్
		9.	బాలాఘాట్
		10.	దిండోరి
		11.	మండలా
		12.	సియోని
		13.	షాహ్‌డోల్
		14.	సిద్ధి
		15.	ఉమారియా
		16.	ఛింద్వారా
		17.	సింగ్రౌలి
		18.	బద్వాని

		19.	షియోపూర్
		20.	ఆలిరాజ్‌పూర్
10.	మహారాష్ట్ర	1.	శోలాపూర్
		2.	రత్నగిరి
		3.	థానే
		4.	వార్ధా
		5.	బీడ్
		6.	సింధు దుర్గ్
		7.	చంద్రాపూర్
		8.	గడ్చిరోలి
		9.	గోండియా
		10.	జాల్నా
		11.	ఉస్మానాబాద్
		12.	నందుర్బార్
		13.	యవత్‌మల్
11.	ఒడిషా	1.	అంగుల్
		2.	భద్రక్
		3.	బాలాసోర్
		4.	కటక్
		5.	బలాంగిర్
		6.	దేవ్‌గఢ్
		7.	గజపతి
		8.	గంజామ్
		9.	జైపూర్
		10.	కాలాహండి
		11.	కంధామల్
		12.	కెందుఝార్
		13.	కోరాపుట్

		14.	మల్కాంగిరి
		15.	మయూర్‌భంజ్
		16.	నబ్‌రంగ్‌పూర్
		17.	నయాఘుర్
		18.	నౌపదా
		19.	రాయగడ
		20.	సంబాల్‌పూర్
		21.	సోనాపూర్
		22.	సుందర్‌గఢ్
12.	రాజస్థాన్	1.	దుంగార్‌పూర్
		2.	బాన్స్‌వాడా
		3.	ధోల్‌పూర్
		4.	ఝూలావార్
		5.	బారాన్
		6.	అజ్మేర్
		7.	అల్వార్
		8.	దౌసా
		9.	ఉదయ్‌పూర్
13.	తమిల్‌నాడు	1.	కడలోర్
		2.	నాగపట్టినమ్
		3.	తంజావూర్
		4.	ట్రిచీ
		5.	దిండుగల్
		6.	విల్లుపురం
		7.	వెల్లోరె
		8.	తిరువణ్ణామలై
		9.	ధర్మపురి
14.	ఉత్తర్ ప్రదేశ్	1.	ఆగ్రా

		2.	ఆలిగఢ్
		3.	ఔరైయా
		4.	బస్తి
		5.	బిజ్నోర్
		6.	లఖీమ్‌పూర్ ఖేరి
		7.	ఉన్నావ్
		8.	వారణాసి
		9.	బారా బంకి
		10.	గోరఖ్‌పూర్
		11.	లక్నో
		12.	చందౌలి
		13.	మీర్జాపూర్
		14.	సోన్‌భద్ర
		15.	బదౌన్
		16.	హర్దోయ్
		17.	ఎట్వాహ్
		18.	అజంగఢ్
		19.	అలహాబాద్
		20.	అంబేద్కర్‌నగర్
		21.	బహ్రైచ్
		22.	దిఓరియా
		23.	జలౌన్
		24.	హమిర్పూర్
		25.	బాందా
15.	పశ్చిమ బెంగాల్	1.	ఆలిపూర్‌ద్వార్
		2.	పూర్బ మేదినీపూర్
		3.	సౌత్ 24 పరగణాస్
		4.	బంకూరా

		5.	మేదినిపూర్ వెస్ట్
		6.	కూచ్ బెహార్
		7.	బీర్‌భమ్
		8.	పురూలియా
16.	తెలంగాణా	1.	మహబూబ్‌నగర్
		2.	ఆదిలాబాద్
		3.	వరంగల్
		4.	ఖమ్మం
		5.	కరీమ్‌నగర్
17.	కేరళ	1.	ఇడుక్కి
		2.	వయనాడు
		3.	పలక్కాడ్
		4.	మల్లాపురం
18.	హర్యాణా	1.	మహేందర్‌గఢ్
		2.	కర్నాల్
		3.	జింద్
		4.	మేవాత్
		5.	భివాని
		6.	ఝూజ్జర్
19.	హిమాచల్ ప్రదేశ్	1.	కాంగ్రా
		2.	ఊనా
		3.	సిమ్లా
		4.	మాండి
20.	జమ్ము & కశ్మీర్	1.	కప్వారా
		2.	పూంచ్
		3.	కిస్ట్‌వార్
		4.	గందెర్బాల్

		5.	బడ్గామ్
		6.	ఉధమ్పూర్
21.	పంజాబ్	1.	పాటియాల
		2.	సంగ్రూర్
		3.	భటిండా
		4.	తరన్ తరన్
		5.	గుర్దాస్పూర్
		6.	ఫెరోజ్పూర్
22.	ఉత్తరాఖండ్	1.	పితొరాగఢ్
		2.	పోహ్రి ఘడ్వాల్
		3.	చమోలి
		4.	బాగేశ్వర్
23.	మణిపూర్	1.	చందేల్
		2.	ఇంఫాల్ ఈస్ట్
24.	మేఘాలయ	1.	వెస్ట్ గారో హిల్స్
		2.	సౌత్ వెస్ట్ ఖాసి హిల్స్
		3.	వెస్ట్ ఖాసి హిల్
25.	మిజోరమ్	1.	సెర్ఛిప్
		2.	ఐజ్వాల్
		3.	లుంగ్లై
26.	నాగాల్యాండ్	1.	కిఫేరే
		2.	లాంగ్ లెంగ్
		3.	పెరెన్
		4.	ట్యూయెన్సాంగ్
		5.	మాన్
27.	త్రిపుర	1.	ధలై
		2.	వెస్ట్ త్రిపుర
		3.	నార్త్ త్రిపుర

28.	పుదుచెర్రి	1.	పుదుచెర్రి
29.	అండమాన్ & నికోబార్ ఐల్యాండ్స్	1.	నార్త్ & మిడిల్ అండమాన్ డిస్ట్రిక్ట్
30.	సిక్కిమ్	1.	సౌత్ సిక్కిమ్
		2.	ఈస్ట్ సిక్కిమ్
31.	గోవా	1.	నార్త్ గోవా

2016-17 సంవత్సరంలో ప్రభుత్వ బ్యాంకుల
సగటు వడ్డీ రేట్లు (వైటెడ్) (WAIC)

2016-17 లో ప్రభుత్వ బ్యాంకులకు వర్తించే WAIC			
క్రమ సంఖ్య	బ్యాంక్ పేరు	(WAIC)	7% నికి మించిన వడ్డీపై లభించే ఆర్థిక సహాయం (గరిష్ఠం 5.5%)
1.	అలహాబాద్ బ్యాంక్	10. 52	3. 52
2.	ఆంధ్రా బ్యాంక్	12. 50	5. 50
3.	బ్యాంక్ ఆఫ్ బరోడా	9. 65	2. 65
4.	బ్యాంక్ ఆఫ్ ఇండియా	13. 27	5. 50
5.	బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర	11. 20	4. 20
6.	కెనరా బ్యాంక్	11. 15	4. 15
7.	సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	10. 50	3. 50
8.	కార్పొరేషన్ బ్యాంక్	11. 65	4. 65
9.	దేనా బ్యాంక్	11. 09	4. 09
10.	ఇండియన్ బ్యాంక్	11. 95	4. 95
11.	ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్	10. 81	3. 81
12.	ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్	11. 45	4. 45
13.	పంజాబ్ నేషనల్ బ్యాంక్	11. 50	4. 50
14.	పంజాబ్ & సింధ్ బ్యాంక్	11. 62	4. 62
15.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనేర్ & జైపూర్	12. 73	5. 50
16.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్	12. 05	5. 05
17.	స్తేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	12. 25	5. 25
18.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసోర్	10. 60	3. 60
19.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ పటియాలా	10. 78	3. 78
20.	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావన్‌కోర్	11. 49	4. 49
21.	సిండికేట్ బ్యాంక్	11. 15	4. 15

22.	యూకో బ్యాంక్	10. 70	3. 70
23.	యూనియన్ బ్యాంక్	10. 00	3. 00
24.	యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	11. 47	4. 47
25.	విజయా బ్యాంక్	13. 93	5. 50
26.	ఐ డి బి ఐ	11. 50	4. 50
27.	భారతీయ మహిళా బ్యాంక్	11. 70	4. 70

2016-17 లో ప్రైవేట్ బ్యాంకులకు వర్తించే WAIC			
క్రమ సంఖ్య	**బ్యాంక్ పేరు**	**(WAIC)**	**7% నికి మించిన వడ్డీపై లభించే ఆర్థిక సహాయం (గరిష్ఠం 5.5%)**
1.	ది కరూర్ వైశ్య బ్యాంక్	10. 67	3. 67
2.	కోటక్ మహీంద్రా	**NA***	**NA***
3.	ధన్ లక్ష్మి	12. 50	5. 50
4.	తమిల్‌నాడు మర్కంటైల్ బ్యాంక్	12. 65	5. 50
5.	యస్ బ్యాంక్	**NA***	**NA***
6.	ఇండస్ ఇండ్ బ్యాంక్	**NA***	**NA***
7.	ఏక్సిస్ బ్యాంక్	12. 48	5. 48
8.	ఎచ్ డి ఎఫ్ సి	15. 25	5. 50
9.	ఐ సి ఐ సి ఐ బ్యాంక్	14. 35	5. 50
10.	లక్ష్మి విలాస్ బ్యాంక్	12. 45	5. 45
11.	జె & కె	12. 50	5. 50
12.	సిటి యూనియన్ బ్యాంక్	11. 07	4. 07
13.	కర్నాటక బ్యాంక్ లి.	11. 50	4. 50
14.	డి సి బి బ్యాంక్	26. 00	5. 50
15	ఆర్ బి ఎల్ బ్యాంక్	18. 00	5. 50

స్త్రీల SHGలకు 7% వడ్డీకి, ₹ 3 లక్షల వరకు ఇచ్చిన రుణాలపై ఆర్థిక సహాయానికి క్లైమ్ - 2016-17

బ్యాంక్ పేరు:________________

---------నుండి--------వరకు ₹ 3 లక్షల వరకు జారీచేసిన /బకాయి ఉన్న రుణాలపై క్లైముల నివేదిక

----వరకు తెరిచిన క్రొత్త ఖాతాలు		**-----వరకు (మునుపటి తేదీ) ఉన్న బకాయిలు**		**-----వరకు మొత్తంబకాయిలు**		**వడ్డీ సహాయం మొత్తం**
ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	విలువ

2016-17 సంవత్సరంలో స్త్రీల SHG లకు ₹ 3 లక్షల వరకు మంజూరు చేసిన /బకాయి ఉన్న రుణాలపై వడ్డీ 7% మాత్రమే వసూలు చేయబడిందని ధృవీకరిస్తున్నాము. పైన క్లైమ్ చేసిన మొత్తం/ ఖాతాలు, 1 వ శ్రేణి జిల్లాలనుండి మాత్రమేనని, RBI మార్గదర్శకాలను అనుసరించి అవి వడ్డీపై ఆర్థిక సహాయానికి అర్హమైనవేననీ ధృవీకరిస్తున్నాము. ఇంకా, సాధారణ క్లైమ్‌లు లేక అదనపు క్లైములు పొరబాటున రెండుసార్లు చేయబడలేదని ధృవీకరిస్తున్నాము. ఈక్లైమ్ సమర్పించడంలో, శాఖల మొదలు, మానవ ప్రమేయం అతి తక్కువగా ఉందని తెలియచేస్తున్నాము.

తేది:________

అధీకృత అధికారి సంతకం

(ఈ నమూనాలో, పూర్తి సంవత్సరానికి క్లైమ్, చట్టపరంగా నియమించబడ్డ ఆడిటర్లచే ధృవీకరించబడి, మార్చ్ 31 న చేయవలసిన క్లైములతోసహా, తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ 30 లోగా సమర్పించవలెను)

₹ 3 లక్షల వరకు ఇచ్చిన రుణాల సకాల చెల్లింపుపై,

అదనపు 3% ఆర్థిక సహాయం కొరకై క్లైమ్ - 2016-17

బ్యాంక్ పేరు:________________

---------నుండి--------వరకు ₹ 3 లక్షల వరకు జారీచేసిన /బకాయి ఉన్న రుణాలపై క్లైముల నివేదిక

----వరకు తెరిచిన క్రొత్త ఖాతాలు		**-----వరకు (మునుపటి తేదీ) ఉన్న బకాయిలు**		**-----వరకు మొత్తం బకాయిలు**		సాధారణ /**అర్హతగల, స్త్రీల SHG లు**		**వడ్డీ సహాయం మొత్తం**
ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	విలువ

పైన పేర్కొన్న రుణాలు సకాలంలో చెల్లించబడ్డాయని, 3% అదనపు మొత్తం, స్త్రీల SHG లకు బదిలీచేయడంవల్ల, వసూలు చేసిన నికర వడ్డీ 4% మాత్రమేననీ, ధృవీకరిస్తున్నాము. సాధారణ క్లైమ్ లేక అదనపు క్లైములు సమర్పించడంలో శాఖలమొదలు, మానవప్రమేయం అతి తక్కువగా ఉందని తెలియచేస్తున్నాము.

తేది:________

అధీకృత అధికారి సంతకం

(ఈ నమూనాలో, పూర్తి సంవత్సరానికి క్లైమ్, చట్టపరంగా నియమించబడ్డ ఆడిటర్లచే ధృవీకరించబడి, మార్చ్ 31 న చేయవలసిన క్లైములతోసహ్, తదుపరి ఆర్థిక సంవత్సరం జూన్ 30 లోగా సమర్పించవలెను)

పాల్గొనే బ్యాంకులు DAY-NRLM క్లైములపై తుదిగా జారీచేయవలసిన ధృవీకరణ పత్రం- 2016-17 (అంకెలు, మొత్తాలు వాస్తవిక గణాంకాలు)

బ్యాంక్ పేరు:____________________

DAY-NRLM క్లైమ్, కెనరా బ్యాంక్ 'పెట్ పోర్టల్' లో అప్‌లోడ్ చెయ్యబడిన తేదీ: మార్చ్ 2017 మాసానికి

సాధారణ క్లైమ్		అదనపు క్లైమ్		మొత్తం క్లైమ్	
ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	ఖాతాల సంఖ్య	మొత్తం విలువ	ఖాతాల సంఖ్య	మొత్తం విలువ

పైన క్లైమ్ చేసిన మొత్తం, ఖాతాలు 1 వ శ్రేణి జిల్లాలనుండి మాత్రమేనని, RBI మార్గదర్శకాలను అనుసరించి అవి వడ్డీపై ఆర్థిక సహాయానికి అర్హమైనవేననీ ధృవీకరిస్తున్నాము. ఇంకా, సాధారణ క్లైమ్‌లు లేక అదనపు క్లైములు పొరబాటున రెండుసార్లు చేయబడలేదని ధృవీకరిస్తున్నాము. ఈక్లైమ్ సమర్పించడంలో, శాఖల మొదలు, మానవ ప్రమేయం అతి తక్కువగా ఉందని తెలియచేస్తున్నాము.

తేదీ: అధీకృత అధికారి సంతకం

ప్రైవేట్ బ్యాంకులు DAY-NRLM క్రింద తుదిగాజారీ చేయవలసిన ధృవీకరణ పత్రం- 2016-17

బ్యాంక్ పేరు:

మర్చ్ 2017 వరకు కెనరా బ్యాంక్ 'పెట్ పోర్టల్' లో అప్‌లోడ్ చేసిన క్లైముల వివరాలు

తేదీ: అధీకృత అధికారి సంతకం